# భారీ బహుమతులతో 7అప్ డ్యాన్స్ పోటీలు

★ 14, 15తేదీల్లో ఎంపికలు

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, ఏప్రిల్ 11: 7అప్ డ్యాన్స్ ఫర్‌మీ లెమన్ గ్యాంగ్ పేరుతో నగరంలోని డ్యాన్స్ గ్రూపులకు పోటీలను నిర్వహించనున్నట్లు పెప్సికో పానీయాల విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రుచిరా జెట్లీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7అప్ బ్రాండ్ అంబాసిడర్ అయిన అల్లు అర్జున్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశంతోపాటు గ్రూపునకు 51 లక్షల రూపాయలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ పోటీలో పాల్గొనేందుకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు ఈ నెల 14, 15 తేదీల్లో ఆంధ్ర లయోలా కాలేజీలో జరిగే సెలక్షన్స్‌కు నేరుగా హాజరవ్వాలని కోరారు. పూర్తి చిరునామా, పుట్టిన తేదీ రుజువులు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో ఉత్సాహవంతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రఖ్యాత కొరియోగ్రాఫర్లు ధనరాజ్, రామ్‌ప్రసాద్‌లు సెలక్షన్స్‌ను నిర్వహిస్తారని తెలిపారు. ఉత్సాహం, నాట్య నైపుణ్యత కలిగినవారు తమ ప్రతిభను రుజువు చేసుకునేందుకు ఇది మంచి అవకాశంగా పేర్కొన్నారు.